GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

సంపుటి : 6 | సంచిక : 312 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం : జులై-03-2024 | పేజీలు : 3

107కు చేరిన మృతులు..

- విచారణకు సీఎం యోగి ఆదేశం

- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా

టీ మీడియా ,జులై 2 , లక్నో : ఉత్తరప్రదేశ్ హథ్రాస్ జిల్లాలోని రతిభాన్పూర్‌లో నిర్వహించిన శివారాధన కార్యక్రమంలో తొక్కిసలాట చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో మృతుల సంఖ్య 107కు చేరింది. పలువురు పలు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని యూపీ పోలీసులు పేర్కొన్నారు.వివరాల్లోకి వెళ్తే.. రతిభాన్పూర్‌లో మంగళవారం మధ్యాహ్నం భోలా బాబా ఆధ్వర్యంలో శివ ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు తమ కుటుంబ సభ్యులతో కలిసి తండోపతండాలుగా తరలివచ్చారు. ఇక ఆరాధన కార్యక్రమం ముగియగానే.. బయటకు వచ్చేందుకు భక్తులు పరుగులు పెట్టారు. అక్కడ చిన్న గేటు ఉండడంతో ఒకేసారి అందరూ పరుగెత్తడంతో తొక్కిసలాట జరిగింది.ఈ తొక్కిసలాటలో మొదట 27 మందికి పైగా మరణించారు. మొత్తంగా మంగళవారం రాత్రి వరకు ఆ సంఖ్య 107కు చేరుకుంది. ఈ తొక్కిసలాటలో పదుల సంఖ్యలో మహిళలు, చిన్నారులు బలైపోయారు. గాయపడ్డవారిని ఎటా మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మృతదేహాలను స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. అయితే మృతదేహాలను ఉంచేందుకు అక్కడ సరిపడ స్థలం లేకపోవడంతో కమ్యూనిటీ హాల్ నేలపైన, ఆవరణలో లైన్‌గా పరిచారు అధికారులు.. కమ్యూనిటీ హాల్‌లో తమవారి మృతదేహాలను చూసి బంధువులు, కుటుంబసభ్యులు బోరున విలపిస్తున్నారు. వారి ఆర్తనాదాలతో ఈ ప్రాంతమంతా విషాదం అలముకుంది.ఎటా ప్రభుత్వ ఆస్పత్రితో పాటు ఇతర ఆస్పత్రుల్లో బాధితులు చికిత్స పొందుతున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ.. శివ ఆరాధన కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. బయటకు వచ్చేందుకు దారి ఒక్కటే ఉంది. అది కూడా చిన్న గేటు. దాంట్లో నుంచి బయటకు వచ్చేందుకు ఒకేసారి అందరూ ప్రయత్నించారు. గేటు బయటనే బైక్‌లు పార్క్ చేయడం మరింత ఇబ్బందిగా మారింది. మొత్తంగా దారి మూసుకుపోయింది. దీంతో తొక్కిసలాట జరిగింది అని సదరు వ్యక్తి తెలిపాడు.ఈ తొక్కిసలాట ఘటనపై ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. రతిభాన్పూర్‌లో సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రమాద ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసి, వీలైనంత త్వరగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అయితే ఈ కార్యక్రమానికి పోలీసుల నుంచి ఎలాంటి అనుమతి తీసుకోలేదని ప్రాథమిక విచారణలో తేలింది.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని, క్షతగాత్రులకు సరైన చికిత్స అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఎక్స్‌పై పోస్ట్‌లో తెలిపారు. ఇక ప్రధాని మోదీ సైతం ఈ దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. సహాయ కార్యక్రమాలలో పాల్గొనేందుకు ఇద్దరు రాష్ట్ర మంత్రులు లక్ష్మీ నారాయణ్ చౌదరి, సందీప్ సింగ్ లు అక్కడికి చేరుకున్నారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా హత్రాస్‌లో జరిగిన తొక్కిసలాటలో మరణించిన వారికి ఆ రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, క్షతగాత్రుల కుటుంబాలకు రూ.50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించనున్నట్లు యూపీ మంత్రి లక్ష్మీనారాయణ్ చౌదరి ప్రకటించారు. ఘటనలో గాయపడిన వారికి పూర్తిగా ఉచిత వైద్యం అందించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ రేపు (బుధవారం) ఘటనా ప్రాంతాన్ని సందర్శించనున్నారని ఆయన చెప్పారు.

వినూత్నంగా ఆలోచించండి

-రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

-తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

టి మీడియా, జులై 2,హైదరాబాద్ బ్యూరో: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో మంగళవారం అన్ని విభాగాల కార్యదర్శులతో సమావేమయ్యారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి ఈ సమీక్షలో పాల్గొన్నారు. మొత్తం 29 విభాగాలకు చెందిన ఐఏఎస్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అధికారులందరూ ఏకతాటిపై పని చేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. సచివాలయం నుంచి క్షేత్రస్థాయి వరకు అందరూ తమ విభాగాలపై పట్టు సాధించాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల్లో అయిదు గ్యారంటీలను అమలు చేసిందని సీఎం చెప్పారు. తర్వాత వంద రోజులు ఎన్నికల కోడ్ కారణంగా ప్రభుత్వ కార్యక్రమాలు, పనులు నిలిచిపోయాయని, ఇకపై అధికారులు విధిగా పరిపాలనపైనే దృష్టి సారించాలని ఆదేశించారు.

తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దాలి%

%దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని అన్నారు. తమ శాఖల పని తీరును మెరుగుపరిచేందుకు అవసరమైతే అధికారులు, సిబ్బంది ప్రక్షాళన చేసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో ప్రజలకు ఉపయోగపడే కొత్త కార్యక్రమాలు, వినూత్న ఆలోచనలను ఎప్పటికప్పుడు నేరుగా సీఎంవోతో పంచుకోవాలని సూచించారు. ఒక్కో అధికారి ఒక్కో ఫ్లాగ్ షిప్ ఐడియాను రెండు వారాల్లో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు.

వారానికో రోజు క్షేత్ర స్థాయి పర్యటన.

ప్రజలకు సుపరిపాలనను అందించేందుకు అధికారులు క్రమశిక్షణ పాటించాలని, ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి ప్రజా ప్రయోజనాలకు ప్రాదాన్యమివ్వాలని సీఎం చెప్పారు. వేళాపాళలను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి రోజు టైమ్ ప్రకారం సెక్రేటేరియట్లో అందుబాటులో ఉండాలని కోరారు. కేవలం ఆఫీసులకు పరిమితం కాకుండా తమ విభాగం పనితీరును పర్యవేక్షించేందుకు వారానికి ఒక రోజు విధిగా జిల్లాలకు క్షేత్ర పర్యటనకు వెళ్లాలని ఆదేశించారు.

నెలకోసారి జిల్లా అధికారులతో సమీక్ష

%నెలకోసారి అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, సంబంధిత విభాగం చేపట్టిన కార్యక్రమాలు, జరుగుతున్న పనుల పురోగతిని తెలుసుకోవాలని సూచించారు. చాలా జిల్లాల్లో కలెక్టర్లు ఆఫీసులు దాటడం లేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారులు ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని, తమ అనుభవంతో సుపరిపాలన విధానాలు అమలు చేయాలని సూచించారు.

విధిగా కలెక్టర్లు కూడా క్షేత్ర పర్యటనకు వెళ్లేలా చూడాలని ముఖ్యమంత్రి సీఎస్‌ను ఆదేశించారు. ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ సేవలందించే అన్ని విభాగాలను అప్పుడప్పుడు విజిట్ చేయాలని చెప్పారు. ప్రజల సమస్యలు, ఇబ్బందులు, అనూహ్యంగా జరిగే సంఘటనలు, దుర్ఘటనలన్నింటా అధికారులు సత్వరమే స్పందించాలని కోరారు. అన్ని శాఖల్లో మెరుగైన విధానాలు అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని సీఎం గుర్తు చేశారు.

వ్యక్తుల ఇష్టాయిష్టాలతో తమ ప్రభుత్వానికి సంబంధం లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. వ్యక్తిగతంగా అధికారులపై రాగద్వేషాలేమీ లేవని, కేవలం పని తీరు ఆధారంగానే అధికారులకు తదుపరి ఉన్నత అవకాశాలుంటాయని, బాగా పని చేసే వారికి ప్రోత్సాహకాలుంటాయని సీఎం అధికారులకు భరోసా ఇచ్చారు. లేనిపోని సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని, ముఖ్యమంత్రి కార్యాలయం ఇచ్చే సలహాలు సూచనలు పాటించాలని చెప్పారు.

త్వరలోనే సీఎం జిల్లాల పర్యటనలు..

త్వరలోనే వారానికో జిల్లా పర్యటనకు వెళుతానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులతో పాటు క్షేత్ర స్థాయిలో వివిధ కార్యక్రమాల అమలు తీరును స్వయంగా పరిశీలిస్తానని చెప్పారు. అక్కడి ప్రజలను కలుసుకునేలా తన పర్యటన ఉంటుందని అధికారులను అప్రమత్తం చేశారు. త్వరలోనే తన జిల్లా పర్యటనల షెడ్యూలు విడుదల చేస్తామని చెప్పారు.

వచ్చేది మన ప్రభుత్వమే..

-15 ఏళ్లు అధికారంలో ఉంటాం

-మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ధీమా

టి మీడియా, జులై 2,హైదరాబాద్ : తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ఈసారి మళ్ళీ అధికారంలోకి వచ్చి మరో 15 ఏళ్ళు అధికారంలో ఉంటుందని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఒక లక్షణం ఉందని, ఒకసారి అధికారంలోకి వస్తే పిచ్చి పిచ్చి పనులన్నీ చేసి ప్రజల చేత ఛీ అనిపించుకునేలా వాళ్ళు ప్రవర్తిస్తారంటూ కేసీఆర్ వ్యాఖ్యానించారు. గతంలో ఎన్ టి ఆర్ పాలన తర్వాత మళ్ళీ అలాగే జరిగిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ జడ్పీ చైర్మన్లతో కేసీఆర్ మంగళవారం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వంలో జడ్పీ చైర్మన్లు అందరూ రాష్ట్రం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని, విజయవంతంగా పదవీ కాలాన్ని పూర్తి చేసినందుకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజా జీవితంలో ఒకసారి నిలిచిన తర్వాత అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పని చేసేటోళ్లే నిజమైన రాజకీయ నాయకులని అన్నారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అన్నీ సవ్యంగా నడిచాయని పేర్కొంటూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంటు, తాగునీటి ఇబ్బందులతో పాటు శాంతి భద్రతల సమస్య తలెత్తి మతకల్లోలాలు కూడా చెలరేగడం బాధ కలిగిస్తున్నదని అన్నారు. అప్పుడు ఉన్న అధికారులే ఇప్పుడు ఉన్నప్పుడు శాంతి భద్రతల సమస్య ఎందుకు వస్తున్నదో ఆలోచించాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని పదేళ్లలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందని పేర్కొన్నారు. పార్టీ నాయకులను సృష్టిస్తుంది కాని నాయకులు పార్టీని సృష్టించరని, మంచి యువనాయకత్వాన్ని తయారు చేస్తామని పేర్కొన్నారు. అత్యున్నత పదవులు అనుభవించి పార్టీని వీడుతున్న వారిని నాలుగు రోజులు పదవులు లేకపోతే ఉండలేరా? అని ప్రజలే అసహ్యించుకుంటున్నారని అన్నారు. రాజకీయాల్లో ఉన్న వాళ్లకు సౌజన్యం, గాంభీర్యం ఉండాలని అలా కాకుండా కొందరు కేసీఆర్ ఆనవాళ్లను చెడిపేస్తామంటున్నారని, కేసీఆర్ తెలంగాణ తెచ్చిండు కాబట్టి మరి దాన్నే చెడిపేస్తరా అని కేసీఆర్ ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చినంక గతంలో వైఎస్ అమలు చేసిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాలను పేర్లు మార్చకుండా ఇంకా బాగా అమలు చేశామని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చే నాటికి చెట్టుకొకడు పుట్టకొకడు అయ్యిండనే బాధతో వ్యవసాయాన్ని స్థిరీకరణ చెయ్యాలని రైతుబంధు పథకాన్ని అద్భుతంగా రైతులందరికీ అందించామన్నారు.ఇప్పుడు ఉన్న ప్రభుత్వం రకరకాల కారణాలతో అసలు ఆ పథకానికే ఎగనామం పెట్టె ప్రయత్నం చేస్తున్నదని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఏడాది పొడవునా పంటలను సాగు చేస్తూనే ఉంటారని సాగు లెక్కలు ఇతరత్రా కారణాలు చూపుతూ రైతుబంధును అమలు చేస్తే అవినీతి మొదలైతదని అన్నారు. మళ్ళీ బిఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని కొంచెం సమన్వయంతో ఓపిక పట్టాలని అన్నారు. మరో రెండేళ్లలో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం ఉందని తెలంగాణలో నియోజకవర్గాల సంఖ్య 160 వరకు పెరగొచ్చని కేసీఆర్ అన్నారు. మహిళలకు కూడా ఎక్కువ అవకాశాలు వస్తాయన్నారు.తెలంగాణ పునర్నిర్మాణం ఇంకా జరగాల్సి ఉన్నదని ఈ సారి బిఆర్ఎస్ తరపున ఎవరికి బీ ఫామ్ దక్కితే వాళ్లదే విజయమని కేసీఆర్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కొంచెం కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. పార్టీ అన్ని స్థాయిల్లోని కమిటీల ఏర్పాటు ప్రక్రియను త్వరలో పూర్తి చేస్తామన్నారు . సోషల్ మీడియాను కూడా పటిష్టంగా తయారు చేస్తామన్నారు. బంగ్లాదేశ్ లో హష్మీ అనే ఒక ప్రొఫెసర్ పేద మహిళల కోసం 71 వేల పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి వారిని ఆదుకున్న విధానం గురించి, జీరో పొల్యూషన్ నగరాల్లో అక్కడి మేయర్లు ప్రజల్లో మమేకమైన విధానం గురించి కేసీఆర్ వివరించారు.

కేబినెట్ విస్తరణకు సర్కార్ ఏర్పాట్లు

-మంత్రి పదవుల కోసం భారీ పోటీ.

-మరోసారి ఢిల్లీకి సీఎం రేవంత్

టి మీడియా, జులై 2,హైదరాబాద్ బ్యూరో: తెలంగాణ లో కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు అయింది. జూలై 4 మంత్రి వర్గ పునర్వవస్థీకరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. అయితే కేబినెట్ విస్తరణ లో ఎవరికి అవకాశం దక్కనుంది. విస్తరణపై ముఖ్యమంత్రి రేవంత్ ఎలాంటి కసరత్తు చేస్తున్నారు..? హైకమాండ్ చేసిన సూచనలు ఏంటి..? ఇటీవల పార్టీ మారినవారికి చోటు కల్పిస్తారా..? అనేదే ఆసక్తికరంగా మారింది.ఎట్టకేలకు తెలంగాణ కేబినెట్ విస్తరణకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం కేబినెట్‌లో సీఎంతో కలుపుకుని 12 మంది మంత్రులు ఉండగా, మరో 6 బెర్తులు ఖాళీగా ఉన్నాయి. కేబినెట్ విస్తరణలో ఈ ఆరు మంత్రి పదవులు భర్తీ చేయనున్నారు. ఢిల్లీలో ఐదు రోజుల పాటు ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, హైకమాండ్‌తో సంప్రదింపుల అనంతరం కేబినెట్ కూర్పుపై స్పష్టత వచ్చినట్లు సమాచారం. ఖాళీగా ఉన్న ఆరు మంత్రి పదవులలో రెండు బీసీలకు, ఒకటి ఎస్టీకి ఇవ్వాలని డిసైడ్ అయ్యారట. అయితే ఎవరెవరికి మంత్రి పదవులు ఇవ్వాలనే దానిపై మరోసారి ఢిల్లీలో పార్టీ ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ కావాలని నిర్ణయించారట. ఈ నేపథ్యంలోనే మంత్రి పదవి ఆశావాహులు అంతా అటు ఢిల్లీ ఇటు సీఎం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారట. అయితే ఉమ్మడి హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలకు ప్రస్తుత కేబినెట్‌లో ప్రాతినిధ్యం లభించలేదు. కేబినెట్ విస్తరణలో ఈ 4 ఉమ్మడి జిల్లాలకు తప్పనిసరి అవకాశం కల్పించాల్సి పరిస్థితి.

మంత్రి పదవుల కోసం భారీ పోటీ.

ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మంత్రి పదవి ఆశిస్తున్నారు. మొదటి నుంచి కాంగ్రెస్‌లో ఉండడం వినోద్‌కు ప్లస్ పాయింట్ అయితే, వివేక్ ఇతర పార్టీలకు వెళ్లి రావడం మైనస్‌గా భావిస్తున్నారట. గతంలో ఎమ్మెల్సీ, ప్రస్తుతం మంచిర్యాల ఎమ్మెల్యేగా ఉన్న ప్రేమ్ సాగర్ రావు తనకు మంత్రి పదవి ఖాయం అని భావిస్తున్నారు. ఇక ఎస్టీ కోటాలో ఎడ్మ బోజ్జా పేరు సైతం వినిపిస్తోంది. ఇక ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి పార్టీ సీనియర్ నేత సుదర్శన్ రెడ్డి మంత్రి పదవి లిస్ట్ లో ముందు వరుసలో ఉన్నారు. ఆయనకు దాదాపు మంత్రి పదవి ఖాయం అనే పార్టీలో టాక్. మైనారిటీ కోటాలో మరో నేత షబ్బీర్ అలీ పేరు వినిపిస్తోంది. పీసీసీ పదవి ఆశిస్తున్న ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ తనకు పీసీసీ కాకుంటే మంత్రి పదవి ఇవ్వాలని కోరుతున్నారట.ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సీరియస్‌గా మంత్రి పదవి కోసం ప్రయత్నం చేస్తున్నారు. అయితే నల్లగొండ నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెడ్డి ఒకే సామాజిక వర్గం నుంచి మంత్రులుగా ఉండడంతో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి సమస్యగా మారింది. ఇక ఎస్టీ కోటాలో బాలు నాయక్ కు మంత్రి పదవి కన్ఫర్మ్ అని తెలుస్తోంది. బీసీ కోటాలో ముఖ్యంగా యాదవ కోటాలో మంత్రి పదవి లిస్ట్ లో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు అవకాశం ఉందని సమాచారం.

హైద్రాబాద్‌లో ఎవరికో..?

ఇక ఉమ్మడి హైదరాబాద్ జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేరు. ప్రస్తుతం బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్ ఒక్కరే కాంగ్రెస్ కు ఎమ్మెల్యే ఉన్నారు. ఒకవేళ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవి ఇవ్వాలనుకుంటే బీసీ కోటాలో దానంకు అవకాశం దక్కేలా ఉంది. మరో యువనేత బల్మూరి వెంకట్ కూడా మంత్రి పదవి ఆశిస్తున్నారు. ఇక ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి పార్టీ సీనియర్ నేత మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉంది. మరో నేత పరిగి రామ్మోహన్ రెడ్డి కూడా మంత్రుల లిస్ట్ లో ఉన్నారు.ఇక ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేరు కూడా పరిశీలనలో ఉందట. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కాంగ్రెస్ లో చేరికతో జీవన్ రెడ్డి అసంతృప్తి గా ఉన్నారు. దీంతో జీవన్ రెడ్డి కి మంత్రి పదవి ఇస్తే ఎలా ఉంటుంది అనే చర్చ కూడా ఉంది. బీసీ కోటా లో ఉమ్మడి మహబూబ్ నగర్ నుంచి వాకాటి శ్రీహరి ముదిరాజ్ పేరు వినిపిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం సందర్భంగా ముదిరాజ్ కేబినెట్‌లో అవకాశం ఇస్తామని సీఎం చెప్పడంతో శ్రీహరికి మంత్రి పదవి ఖాయం అనే చర్చ పార్టీలో ఉంది.మొత్తం గా పూర్తిస్థాయి కేబినెట్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కసరత్తు దాదాపు పూర్తి అయినట్లే తెలుస్తోంది. చాలా మంది పేర్లు పరిశీలన లో ఉన్నా, చివరి నిమిషం వరకు గోప్యత పాటించాలని డిసైడ్ అయ్యారట.దీంతో తమకు మంత్రి పదవి వస్తుందో రాదో అన్న టెన్షన్ అందరిలో నెలకొంది.

ఇండియా అభ్యర్థి విజయం

రాముడి తీర్పు

-ఎంపీ అఖిలేష్ యాదవ్ కీలక వ్యాఖ్యలు..

టి మీడియా, జులై 2,ఢిల్లీ:లోక్ సభలో నిన్నటి రాహుల్ ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను తొలగించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను చేసిన వ్యాఖ్యలు తొలగిచడాన్ని తప్పుబట్టారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీపై కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తన ప్రపంచంలోని సత్యాన్ని తొలగించగలరు.. కానీ వాస్తవ ప్రపంచంలోని సత్యాన్ని తొలగించలేరన్నారు. తాను చెప్పాల్సింది చెప్పానని, అదే నిజమని వాటికి ఇప్పటికీ కట్టుబడి ఉన్నానన్నారు. ఎన్ని వ్యాఖ్యలు తొలగిస్తారో తొలగించనీయండని చెప్పారు.ఇదే క్రమంలో ఇండియా కూటమిలో భాగస్వామి అయిన సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ లోక్ సభలో కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ముందుగా అయోధ్యలో తన పార్టీ ఎంపీ గెలవడంపై చిన్ని కవితను చదివి వినిపించారు. దీంతో నైతికంగా ఇండియా కూటమి గెలిచిందన్న అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఇదే సందర్భంగా ఎన్డీయే ప్రభుత్వంపై కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలో ఎన్డీయే ప్రభుత్వం కూలిపోతుందని జోస్యం చెప్పారు. బీజేపీ 400 సీట్ల అజెండా విఫలమయ్యిందని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వదలుచుకోలేదని విమర్శించారు. అందుకే ఈ పేపర్ లీకేజ్ ఘటనలు జరుగుతున్నాయని ఘాటుగా స్పందించారు. అందుకే ఇది ఓడిపోయిన ప్రభుత్వం అని అభివర్ణించారు. మతతత్వ రాజకీయాలు ఈ ఎన్నికల్లో ఓడిపోయాయని చెప్పారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఏం చేస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. అయోధ్యలో తమ ఇండియా కూటమి అభ్యర్థి విజయం అనేది రాముడి తీర్పుగా అభివర్ణించారు. అలాగే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వ్యవస్థపై లోక్‌సభలో కీలక వ్యాఖ్యలు చేశారు అఖిలేష్ యాదవ్. ఈవీఎంల పనితీరుపై విమర్శలు గుప్పించారు. %ఈవీ%ల మీద ఇదివరకు, ఇప్పుడు కూడా తనకు నమ్మకం లేదన్నారు. యూపీలో మొత్తం 80 లోక్‌సభ సీట్లు గెలిచినా ఈవీఎంలను నమ్మనన్నారు అఖిలేష్. ఎన్నికల ప్రక్రియ నుంచి ఈవీఎంలు తొలగించేదాకా తమ పోరాటం ఆగదన్నారు.

మూడోసారి కూడా వంద సీట్లు లోపే

- కాంగ్రెస్ పై మోదీ కౌంటర్

టీ మీడియా, జులై 2, ఢిల్లీ: తమకు దేశం మొదటి ప్రాధాన్యత అని అన్నారు. విపక్ష నేతలు మణిపూర్‌పై చర్చించాలని పట్టుబడుతున్నా, లోక్‌సభలో గందరగోళం నెలకొన్నప్పటికీ, ప్రధాని మోదీ తన విమర్శల దాడిని కొనసాగించారు. అవినీతిని అసలు సహించేది లేదని చెప్పారు.

ములుగు జిల్లా పేరు మార్పు

మంత్రి చొరవతో కలెక్టర్ ఆదేశాలు..

టి మీడియా, జూలై 2, ములుగు :

జిల్లా పేరు మార్పుకు కసరత్తు మొదలైంది. ఆ జిల్లాను సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మారుస్తూ జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. అభ్యంతరాల స్వీకరణకు బుధవారం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. జిల్లాల విభజన సమయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి అనేక పోరాటాల ఫలితంగా ములుగు జిల్లా ఏర్పడింది. 9 మండలాలతో కూడిన ఈ అడవుల జిల్లా ఓ చారిత్రక జిల్లాగా ఏర్పడింది. ఆరంభం నుండి ఈ జిల్లాను సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఏర్పాటు చేయాలని అనేక వినతులు ప్రభుత్వం దృష్టికి వెళ్లాయి. కానీ పేరు మార్పు ప్రతిపాదన ఆచరణకు నోచుకోలేదు. తాజాగా ములుగు నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి సీతక్క ఒక అడుగు ముందుకు వేశారు. ములుగును సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మార్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మంత్రి చొరవ ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ దినకర్ పేరు మార్పుకు చర్యలు మొదలు పెట్టారు. సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మారుస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 3వ తేదీ బుధవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే గ్రామ సభలలో వారి అభ్యంతరాలు, సూచనలు తెలియపర్చవచ్చని సూచించారు. హిందీ, ఇంగ్లీష్ తెలుగు మూడు భాషలలో వారి అభ్యంతరాలు తెలియపరచాలి సూచించారు. గ్రామసభ అనంతరం ఈ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారు. గెజిట్?లో ములుగుకు జిల్లా సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఆమోదముద్ర లభిస్తుంది. మేడారం సమ్మక్క సారక్క దేవతలు కొలువుదిరిన ఈ జిల్లాలో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. పర్యాటక కేంద్రంగా కూడా విరాజిల్లుతుంది. యూనేస్కో గుర్తింపుపొందిన రామప్ప దేవాలయం కూడా ఈ జిల్లాలోనే ఉంది. సమ్మక్క సారక్క దేవతల పేరు చెప్పగానే ములుగు జిల్లా గుర్తుకొస్తుంది. కాబట్టి సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఈ జిల్లా పేరును మార్చాలని స్థానిక ప్రజలు అనేకమార్లు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక మంత్రి సీతక్క చొరవతో ఎట్టకేలకు ఆ కల నెరవేరబోతుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

స్కూల్ బస్సును ఢీకొట్టిన లారీ..

- **15 మంది చిన్నారులకు గాయాలు!**

టి మీడియా, జూలై 2, నెల్లూరు :

ఏపీలోని శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కావలి వద్ద ఓ స్కూల్ బస్సును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో క్లీనర్ చనిపోగా, 15 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. దీంతో గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. ప్రమాదం గురించి తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆసుపత్రులకు వెళ్లి చిన్నారులను, వారి తల్లిదండ్రులను పరామర్శించారు. బాధితులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పిన ఎమ్మెల్యే.. మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ ప్రమాదంపై మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. కావలి సమీపంలో పాఠశాల బస్సును లారీ ఢీకొన్న ఘటన నన్ను తీవ్ర ఆందోళనకు గురిచేసిందన్నారు. ప్రమాదంలో క్లీనర్ చనిపోవడం బాధాకరం అని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన చిన్నారులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. స్కూలు యాజమాన్యాలు బస్సులన్నింటినీ కండీషన్‌లో ఉంచుకోవాలి సూచించారు. బస్సుల ఫిట్ నెస్ విషయంలో అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాల్సిందిగా అధికారులకు మంత్రి ఆదేశించారు.

న్యాయ పోరాటానికి

జర్నలిస్టులు సిద్ధం కావాలి

-ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు

టీ మీడియా, జులై 2, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా జర్నలిస్టులు తమ న్యాయమైన హక్కులు సాధించుకోవడానికి న్యాయ పోరాటానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జెడ్పి కార్యాలయంలో వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు అంబటి స్వామి, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ లు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల వారు చెప్పారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్క జర్నలిస్టు ప్రజాస్వామ్య పద్ధతిలో న్యాయ పోరాటానికి సంసిద్ధం కావాలని, పోరాటాల ద్వారానే ఏదైనా సాధించవచ్చని వారు దిశా నిర్దేశం చేశారు. ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ఐడీ కార్డుల కోసం ఫోటోలు ఇవ్వాలని వారు కోరారు. త్వరలో ఐడీ కార్డుల పంపిణీ చేయడానికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .అనంతరం జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారామ్ కు పూల మొక్క ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సలహాదారులు పి సురేష్ శెట్టి, జిల్లా ఉపాధ్యక్షులు డి.రవిప్రసాద్, ఆంజనేయులు, హుస్సేన్, కోశాధికారి జి. రామకృష్ణారెడ్డి, కార్యదర్శులు కడమంచి శేఖర్, సాయిరాం, శివన్న, గంధం రవికుమార్ ,విష్ణు, నరసింహారాజు, మహమ్మద్ జియా, అరుణ్ కుమార్, సూగూరు రమేష్, మనోహర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ నివాసం వద్ద రోడ్డుపై అడ్డంకులు తొలగింపు

టి మీడియా, జూలై 2, తాడేపల్లి (గుంటూరు) :

వైసిపి హయాంలో గుంటూరు జిల్లా తాడేపల్లిలోని మాజీ సిఎం జగన్ నివాసం వద్ద రోడ్డుపై సామాన్యులెవరూ వెళ్లకుండా ఆంక్షలు విధించారు. ఆ మార్గంలోని అడ్డంకులను ఒక్కొక్కటిగా అధికారులు తొలగిస్తున్నారు. తాజాగా, సోమవారం రాత్రి జగన్ నివాసానికి వెళ్లే నాలుగు లైన్ల రహదారిలో రాకపోకలు మరింత సులువుగా జరిగేలా చర్యలు చేపట్టారు. వాహనాలను నిలిపివేయకుండా వెళితే కట్టడి చేసే టైర్ కిల్లర్లు (మేకులతో కూడిన బారికేడ్లు), హైడ్రాలిక్ బుల్లెట్లను క్రేన్‌లను సాయంతో తీసివేశారు. ఇవన్నీ విద్యుత్‌తో పనిచేస్తాయి. వీటితో పాటు రోడ్డుపై వేసిన రెయిన్ ప్రూఫ్ టెంట్లు, ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం వైపున ఉన్న పోలీసు చెక్‌పోస్టును కూడా ఎత్తివేశారు. తొలగించిన సామగ్రిని లారీలో తరలించారు. రోడ్డు వెంట కంటైనర్లు మాత్రం అలాగే ఉన్నాయి.

తెల్లనిపువ్వులతో ఏడుపాయల వన దుర్గకు అలంకరణ

- **అమ్మవారి దర్శనం కోసం పోటెత్తిన భక్తులు**

టి మీడియా, జూలై 2, మెదక్ :

జిల్లాలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం అయిన ఏడుపాయల వనదుర్గభవాని అమ్మవారు ధవళవర్ణంతో దర్శనం ఇచ్చారు. అమ్మవారిని ఆలయ అర్చకులు మల్లెపూలు, సన్నజాజులు, లిల్లిలతో విశేషమైన అలంకరణ చేశారు. ఆ తెల్లన్ని పూల అలంకరణలో చల్లని చూపులతో దర్శనం ఇస్తున్న అమ్మవారిని అలా చూస్తూ ఉండిపోవాల్సిదే ఎవరైనా%ఠ% మంగళవారం కావడంతో తెల్లవారుజామున అమ్మవారికి అభిషేకం, సహస్రనామార్చన, ప్రత్యేక పూజలు చేశారు. తెల్లని పూలు మల్లెపూలు, సన్నజాజులు ,లిల్లీలతో అమ్మవారిని పూజించడం వలన ఆరోగ్యం, మనశ్శాంతి, సంతానం కలుగుతుందనీ అమ్మవారిని దర్శించుకోవడం వల్ల సకల శుభాలు కలుగుతాయని ఆలయ అర్చకులు పార్థివ శర్మ తెలిపారు. మరో వైపు తెల్లవారుజాము నుంచే మంజీరా నదిలో స్నానమాచరించి భక్తులు అమ్మవారినీ దర్శించుకుని మొక్కులు చెల్లించు కుంటున్నారు.

దీక్ష విరమించిన మోతీలాల్ నాయక్

టి మీడియా, జూలై 2,హైదరాబాద్ :

నిరుద్యోగుల సమస్య పరిష్కారం కోసం నిరాహార దీక్ష చేపట్టిన ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేత మోతీలాల్ నాయక్ దీక్ష విరమించారు. గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగాలు పెంచడంతోపాటు గ్రూప్1లో 1:100 రేషియోలో భర్తీ చేయాలన్నది మోతీలాల్ డిమాండ్. తొమ్మిది రోజులుగా గాంధీ ఆసుపత్రిలో దీక్ష చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం, ఆరోగ్యం క్షీణించడం, కిడ్నీలు, కాలేయం దెబ్బతినే అవకాశం ఉండడంతో దీక్ష విరమించినట్టు మోతీలాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించినా నిరుద్యోగుల సమస్య మాత్రం పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాడతామని, పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి

టీ మీడియా, జులై 2, పెద్దపల్లి :

ఇసుక ట్రాక్టర్, బైక్ ఢీకొని ఓ మహిళ మృతి చెందిన ఘటన పెద్దపల్లి జిల్లాలో చోటుచేసుకుంది.. పెద్దపల్లి జిల్లా నీట్టూరు గ్రామ శివారు వద్ద ఈరోజు మధ్యాహ్నం ఇసుక ట్రాక్టర్ ఢీకొని ఓ మహిళ దుర్మరణం చెందింది. ఈ ప్రమాదంలో మృతురాలి భర్తకు తీవ్రగాయాలు కాగా స్థానికులు అతనిని చికిత్స నిమిత్తం పెద్దపల్లి జిల్లా దవాఖానకు తరలించినట్లు తెలిసింది..ట్రాక్టర్ అతివేగమే ప్రమాదా నికి కారణం కావచ్చని భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియవలసి ఉంది...

పేద రాలికి కంటి ఆపరేషన్

-ఎంఐఎం మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్

టీ మీడియా, జులై 2, వనపర్తి బ్యూరో :

పెబ్బేరు పట్టణానికి 11వ వార్డు కి చెందిన అమినబి కంటి సమస్య ఉన్న పేద వృద్ధురాలికి కందూరు రాంరెడ్డి కంటి వైద్య శిబిరంలో ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్ చేయించి మానవత్వం చాటుకున్న పెబ్బేరు ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్ .మంగళవారం వారీ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వృద్ధురాలికి బ్రెడ్ , పండ్లు అందజేశారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని మనో ధైర్యం చెప్పారు. వృద్ధురాలు ఆఫ్రోజ్ వారి బృందానికి ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి

ఎజిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

టీ మీడియా, జులై 2, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా ప్రైవేట్ ఆసుపత్రుల్లో కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు అత్యధికంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్య శాఖ పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పేదవారు ప్రసవాలు కొరకు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి వెలకు వేలు డబ్బులు వృధా చేసుకుంటున్నారని తద్వారా వారి ఆర్థిక స్థితిగతులు దెబ్బతింటున్నాయని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే మెడికల్ ఆఫీసర్లు వారి పరిధిలోని ప్రతి గర్భిణితో మాట్లాడుతూ వారికి ప్రభుత్వ ఆసుపత్రి పై అవగాహన నమ్మకం కల్పించాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళే ప్రతి వంద మంది గర్భిణుల్లో 75 శాతం డిజేరియన్ చేస్తున్నారని తెలిపారు. అదే ప్రభుత్వ ఆసుపత్రిలో 40 శాతం ప్రసవాలు సీజెరియన్ ద్వారా జరుగుతున్నాయన్నారు. దీనిని మరింత తగ్గించాల్సిన అవసరం ఉందని దానికి తోడు ప్రైవేట్ ఆసుపత్రికి కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిపించేందుకు కృషి చేయాలన్నారు. ఎ.ఎన్ సి. ల సంఖ్య పెంచాలని ప్రతి గర్భిణికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏ.ఎన్.సి నమోదు చేయించి ప్రసవం జరిగే అంచనా తేదినీ నమోదు చేయాలన్నారు.

గర్భిణీలకు ఎప్పటికప్పుడు పరీక్షలు చేస్తూ రక్తహీనత లేకుండా వైద్యం అందించాలన్నారు. ప్రతి పి.హెచ్.సి. లో ఉండాల్సిన అన్ని రిజిస్టర్ లు నిర్ణీత ప్రోఫార్మాలో ఉండాలని ఆదేశించారు. గర్భిణీలకు ప్రభుత్వ ఆసుపత్రులు, డాక్టర్ల పై నమ్మకం కల్పించాలని అందుకు ఆశా వర్కర్లు, ఏ.ఎన్.యం లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వైద్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సమయపాలన పాటించి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పక్కగా విధుల్లో ఉండాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. దోమల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. డ్రై డే పకడ్బందీగా జరగాలని, జ్వరంతో వచ్చే రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి ఎక్కడైనా డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటివి వస్తె వెంటనే నియంత్రణ చర్యలు తీసుకోవాలనీ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయచంద్ర మోహన్, ప్రోగ్రాం ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడం కోసమే ప్రజల వద్దకు

- ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరావేస్థాం.

-ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

టీ మీడియా, జులై 2, పెద్దపల్లి బ్యూరో:

పట్టణంలోని 04,23 వార్డులను మంగళవారం రోజున ఉదయం స్థానిక మున్సిపల్ అధికారులతో మరియు కౌన్సిలర్లతో కలిసి పెద్దపల్లి పట్టణ సమస్యల పరిష్కారానికై వార్డులను సందర్శించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పట్టణంలోని 4 ,23 వార్డుల్లో సందర్శించినప్పుడు వార్డు సమస్యలను అడిగి తెలుసుకుంటూ వార్డులోని సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని హామీ ఇచ్చారు. వార్డుల్లో డ్రైనేజ్ సమస్య రోడ్డు సమస్యలు రానున్న రెండు నెలల్లో పూర్తి చేస్తామని గత ప్రభుత్వం నిర్లక్షం వలనే పెద్దపల్లి పట్టణం సమస్యలా వలయంగా తయారు కావడం జరిగింది అని అమృత్ పథకంలో రూ. 22 కోట్లతో చేపట్టే పనులకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. పట్టణంలో ఎక్కడ కూడా సమస్యలు లేకుండా చేసి, త్రాగు నీటి, రోడ్ల, డ్రైనేజీ, పరిశుభ్రత సమస్యలు రాకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామన్నారు. పెద్దపల్లి పట్టణంలో సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, స్థానిక కౌన్సిలర్ల దృష్టికి తీసుకువచ్చినా తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. నాలుగవ వార్డు సందర్శనలో భాగంగా స్థానిక కౌన్సిలర్ కొంతం శ్రీనివాస్ రెడ్డి గారు ఇటీవల కాలంలో గుండె పోటు తో మరణించగా వారిని స్మరించుకుంటూ వారి నివాసంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను కలవడం జరిగిందిఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వివిధ శాఖల అధికారులు, పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు ఉన్నారు.

ఎంపీపీ, జెడ్పీటీసీ, లను సన్మానించిన జెడ్పీ చైర్మన్.

ఎలోక్ నాథ్ రెడ్డి,

టీ మీడియా జులై 02 చిన్నంబావి:

చిన్నంబావి మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ సోమేశ్వరమ్మ అధ్యక్షతన మంగళవారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జెడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, హాజరయ్యారు. ఈ సమావేశం లో పలువురు ప్రజా ప్రతినిధులు పలు అంశాలపై అధికారుల తో చర్చించారు. ఈ సమావేశం చివరిది కావడం తో పలు కీలక అంశాల పై అధికారుల కు సూచనలు చేశారు. ఈ సమావేశానికి వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు,వివిధ శాఖల అధికారులు హాజరు కాలేదు. హాజరు కానీ అధికారుల పై ఎంపీపీ,జెడ్పీటీసీ,లు అసహనం వ్యక్తం చేశారు. ఈ సమావేశం లో విద్యుత్ శాఖ, మిషన్ భగీరథ,విద్యశాఖ,నీటి పారుదల శాఖ,అధికారుల తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీపీ సోమేశ్వరమ్మ, సమావేశం లో మాట్లాడుతూ అధికారులు ప్రజల పట్ల వివక్షత చూపవద్దని నాయకులు విపక్షంలో ఉన్న స్వపక్షంలో ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని అన్నారు. మండలం లో ఎవరికి ఏ ఆపద వచ్చిన రాజకీయాలకు అతీతంగా తాను అండగా వుంటానని, సేవ చేయడమే నా బాధ్యతగా భావిస్తానని ఎంపీపీ అన్నారు. అనంతరం జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూఎంపీటీసీ లు తమ ఐదేళ్ల కాలం లో చేసిన సేవలను ఆయన ప్రశంసించారు. రాబోయే రోజుల్లో మీరు మంచి స్థానం లో ఉండాలని పదవి లో ఉన్నా లేకున్నా ప్రజల కు సేవ చేయడమే లక్ష్యం గా మీరు వుండాలని ఆయన ఎంపీటీసీ లకు సూచించారు. జెడ్పీటీసీ వెంకట్రమామ్మ,మాట్లాడుతూ పలువురు మాజీ సర్పంచ్, లా బిల్లులు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు,ఆ పెండింగ్ బిల్లులు వొచ్చే విధంగా చూడాలని ఆయా శాఖల అధికారులకు జెడ్పీ చైర్మన్ తెలియజేశారు. అనంతరం మండల ప్రజా ప్రతినిధులకు అధికారులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సోమేశ్వరమ్మ, ను జెడ్పీటీసీ వెంకట్రామామ్మ, వివిధ గ్రామాల ఎంపీటీసీ, లను జెడ్పీ చైర్మన్,వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు,ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమం లో జెడ్పీ చైర్మన్,ఎంపీపీ,జెడ్పీటీసీ,లా తో పాటు ఎంపిడిఓ రమణ రావు,వైస్ ఎంపీపీ పుష్పాలత,సింగిల్ విండో చైర్మన్ నరసింహా రెడ్డి,కొఆప్షన్ మెంబర్ ఖాజా,వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,వివిధ శాఖల అధికారులు,తదితరులు, పాల్గొన్నారు.

పి ఎ సి ఎస్ భవనాన్ని ప్రారంభించిన విప్ లక్ష్మణ్ కుమార్

టీ మీడియా, జులై 2,ధర్మారం:

మండలం నంది మేడారం గ్రామంలో నూతనంగా నిర్మించిన వ్యవసాయ సహకార సంఘ భావనం తో పాటు ధర్మారం మండల కేంద్రంలో నూతన షాపింగ్ కంప్లెక్స్ ను మంగళవారం ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలొ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి,ఎం పీపీ ముత్యాల కరుణ శ్రీ బలరాం రెడ్డి,కాడే సూర్య నారాయణ,ధర్మపురి నియోజకవర్గం యూత్ యూవజన అధ్యక్షులు సోగాల తిరుపతి,దేవి జనార్దన్, నాయకులు కార్యకర్తలు మహిళలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కు సన్మానం

టీ మీడియా, జులై 2, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలో చిట్యాల గురుకుల పాఠశాల లో ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న కిరణ్ కుమార్ ట్రాన్స్ఫర్ పై ఇబ్రహీంపట్నం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా వెళుతున్న సందర్భంగా వీడ్కోలు సమావేశంలో పాల్గొని శాలువాతో సత్కరించి పూల బోకే ఇచ్చి శుభాకాంక్షలు చెప్పిన తెలంగాణ జన సమితి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి బదిలీలు కాక తప్పదని కొనియాడారు. ఈ వీడ్కోలు ఆ వ్యక్తి అన్ని సంవత్సరాల్లో ప్రదర్శించిన ప్రశంసనీయమైన వృత్తిపరమైన పనితీరును గుర్తిస్తూ దీంతో ఇతరులను మరింత ప్రోత్సహించడానికి వారు పని చేస్తున్న వృత్తికి లేదా ఉద్యోగానికి యొక్క అభివృద్ధికి కృషి చేయడానికి కూడా ఒక ప్రయత్నంగా వారి సేవలు మరువలేరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న. తెలంగాణ జానపద గాయకులు డబ్బు స్వామి ,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో ఆడిషనల్ కలెక్టర్ (రిటైర్డ్)కి సన్మానం

టీ మీడియా, జులై 2, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా వాసి శ్రీనివాసులు బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చురాము జిల్లా పరిషత్ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి శ్రీశైలం శాలువాతో సన్మానం చేసినారు. డిప్యూటీ తహసిల్దార్ గా 1995లో గోపాలపేట చిన్నప్పటినుండి పెదరికంలో కూడా లెక్క చేయకుండా విద్యాను విద్యాభ్యాసాన్నిచదువుకొని అనేక చిన్నతనంలో చదువులో ర్యాంకులు సాధించినారు. పెబ్బేరు మండలంలో మండలంలో 2000ల సంవత్సరంలో పెబ్బేరు మండలంలో తహసిల్దార్ గా, అనంతరం కొండనాగుల, ఘనపూర్, కొత్తకోట మండలాలలో చేశారు. నారాయణపేటలో ఆర్డీవో గా, మహబూబ్నగర్లో డిప్యూటీ కలెక్టర్గా, గద్వాల నాగర్ కర్నూల్ లో అడిషనల్ కలెక్టర్ గా చేసి రిటర్మెంట్ అయ్యారు. పంజాబ్ తమిళనాడులో కూడా ఎలక్షన్ ఇంచార్జ్ బాధ్యతలు నిర్వర్తించారు. దానితోపాటు బ్లడ్ డొనేషన్ 46 సార్లు చేయగా ఆరుసార్లు గోల్డ్ మెడల్ వచ్చింది. బ్లడ్ డొనేషన్ క్యాంపు ల కొరకు 80 సార్లు క్యాంపెనింగ్ చేయడం జరిగింది. వారు అడిషనల్ కలెక్టర్ గా రిటర్మెంట్ అవుతున్న సందర్భంగా బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు ఆయనకు ఘనంగా సన్మానించడం జరిగింది. వారు యొక్క ఆదర్శాలను తీసుకొని ప్రతి ఒక్కరు చిన్నతనంలో చదువుకొని సమాజసేవలో చేయాలని పిలిపించడం జరిగింది. వారు సంతోషంగా ఉండాలని పదిమందికి ఆదర్శంగా ఉండాలని సమాజం కొరకు సేవ చేయాలని వారి కుటుంబంతో సహా సంతోషంగా ఎల్లవేళలా ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి శ్రీశైలం, వనపర్తి మాజీ కౌన్సిలర్ బిజెపి ఏ సీతారాములు, సుమిత్రమ్మ, బండారు కుమార్ , స్వామి, విజయ్ సాగర్, రాయన్న, బక్క శీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాలనీవాసులపై జరిగిన దాడికి

ఎస్పందించిన మాజీ కౌన్సిలర్ ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్

టీ మీడియా, జులై 2, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని 30 వార్డులో బీసీ కురుమన్న, బాలస్వామి లపై జరిగిన దాడికి స్పందించిన మాజీ కౌన్సిలర్ ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్. ఆదివారం రోజున కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో కొంత అక్రమాలు చోటు చేసుకున్నాయనీ, కొందరి కనుసన్నల్లో కాలువల లైనింగ్ మారుస్తూ జరిగే పరిణామాన్ని ప్రశ్నించిన బీసీ కురుమన్న, బాలస్వామి పై కాంట్రాక్టర్ మనుషులు పారలు రాళ్లతో దాడి చేయడానికి ఖండిస్తూ మంగళవారం జంగిడిపురంలోని కురుమయ్య ఇంటికి చేరుకున్న నాయకులు కాలనీవాసులు కులస్తులు. బీసీ కురుమన్నను బాలస్వామిని పరామర్శించిన తర్వాత మాట్లాడుతూ ఇకముందు ఎవరు అయినా కాలనీలో దౌర్జన్యాలు చేయడం మానుకోవాలని మీ పనులు చట్టబద్ధంగా చేయాలని ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ పనులను ఇష్టానుసారంగా చేయరాదని ఎస్టిమేట్ ఎలా ఉంటే అలాగే చేసి మీ మీ బిల్లులను తీసుకోవాలని అలా కాకుండా దౌర్జన్యాలు చేస్తే ఎవ్వరు ఊరుకోరని మీ వెనుక బలం, బలగం ఉంటే మాతో ఇంకా ఎక్కువ బలం, బలగం ఉందని గుర్తించుకోవాలని గట్టిగా హెచ్చరించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, బీజేవైఎం జిల్లా నాయకులు మధు యాదవ్, జంగిడి పురం కాలనీ ప్రెసిడెంట్ కురుమయ్య యాదవ్, యూత్ నాయకులు చందు యాదవ్, ఫొటోస్ స్టూడియో శీను, విజేత రాములు, వెంకటయ్య, సాయిబాబా, బాలస్వామి, నరేష్, యాదగిరి తోపాటు 40 మంది యువకులు విద్యార్థ

మూడోసారి కూడా వంద సీట్లు లోపే

- కాంగ్రెస్ పై మోదీ కౌంటర్

టీ మీడియా, జులై 2, ఢిల్లీ:తమకు దేశం మొదటి ప్రాధాన్యత అని అన్నారు. విపక్ష నేతలు మణిపూర్‌పై చర్చించాలని పట్టుబడుతున్నా, లోక్‌సభలో గందరగోళం నెలకొన్నప్పటికీ, ప్రధాని మోదీ తన విమర్శల దాడిని కొనసాగించారు. అవినీతిని అసలు సహించేది లేదని చెప్పారు. ప్రజలు తమను మరోసారి ఎన్నుకున్నారని, కొంతమంది బాధను తాను అర్థం చేసుకోగలనని ప్రతిపక్షాలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగానికి ఈ రోజు పార్లమెంట్‌లో ధన్యవాద తీర్మానంపై మాట్లాడారు. ప్రతిపక్షాలు ముఖ్యంగా కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు.తమకు దేశం ముఖ్యమని, ఏ విషయంలోనైనా దీన్నే ప్రాధాన్యతగా తీసుకుంటామని చెప్పారు. ఎన్ని కుట్రలు ఆరోపణలు చేసినా, విపక్షాలు ఓడిపోయాయన్నారు. పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. వికసిత్ భారత్ లక్ష్యాలను నమ్మి తమను మూడోసారి దేశ ప్రజలు ఎన్నుకున్నారని అన్నారు. దేశ ప్రజలు సెక్యులరిజం కోసం ఓటేసి మమ్మల్ని గెలిపించారని చెప్పారు. బుజ్జగింపు రాజకీయాలను దేశ ప్రజలు తిరస్కరించారని చెప్పారు.2014 నాటికి ముందు దేశ ప్రజలు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయారని, దేశం నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయిందని, అలాంటి సమయం 2014కి ముందే ఉందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఏ వార్తపత్రిక చూసిన కుంభకోణాలే కనిపించేవని ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లక్షల కోట్ల రూపాయల స్కాములు జరిగాయని అన్నారు. 2014కి ముందు టెర్రరిస్టులు ఎక్కడికైనా వచ్చి దాడులు చేసేవారని, అమాయకుల్ని చంపారని అన్నారు. ఇప్పుడు ఉగ్రవాదుల ఇళ్లలోకి దూరి హతమారుస్తున్నామని, సర్జికల్ స్ట్రైక్, ఎయిర్ స్ట్రైక్ చేశామని చెప్పారు.ఇక రాహుల్ గాంధీపై మోడీ విరుచుకుపడ్డారు%ొ%.543 మార్కులకు 99 మార్కులే తెచ్చుకున్నారంటూ విమర్శించారు2024 లోక్ సభ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి మూడో అతిపెద్ద పరాజయం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ మళ్లీ ప్రతిపక్షంలోనే కూర్చోవాలని ప్రజలు తీర్పు ఇచ్చారని, మూడు సార్లు కాంగ్రెస్ పార్టీ 100 సీట్లలోపే పరిమితమైందని సెటైర్ వేశారు. ప్రజల నిర్ణయంపై ఆత్మ పరిశీలన చేసుకోకుండా కాంగ్రెస్ నేతలు ఇంకా చిన్నపిల్లలానే ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు ఎన్డీఏను ఓడించామని భావిస్తున్నారు. 99 మార్కులు వచ్చాయని ఓ బాలుడు (రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ) సంతోషపడుతున్నాడు. కానీ వచ్చింది 100కు 99 మార్కులు కాదని 543కు 99 మార్కులు వచ్చాయని ఎద్దేశా చేశారు. 13 రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు సున్నా సీట్లు వచ్చాయని అన్నారు.సున్నా సీట్లు వచ్చినా.. కాంగ్రెస్ వాళ్లు హీరోల్లా ఫీలవుతున్నారని ఎద్దేవా చేశారు. పరాజయాల్లో కాంగ్రెస్ పార్టీ రికార్డ్ సృష్టించిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేరుగా పోటీ పడ్డ స్థానాల్లో కాంగ్రెస్ స్ట్రైయిక్ రేట్ కేవలం 26 పర్సంటేనని అన్నారు. గుజరాత్, ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ సొంతంగా పోటీ చేసింది. ఈ మూడు రాష్ట్రాల్లో ఆ పార్టీ గెలిచింది కేవలం రెండు స్థానాలేనని గుర్తు చేశారు. దేశంలోని చాలా ప్రాంతాల్లో ఈ సారి బీజేపీ ప్రజల ప్రేమను పొందిందని, ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి క్లీన్ స్వీప్ చేసిందని పేర్కొన్నారు. కర్నాటక, యూపీ, తమిళనాడు, రాజస్థాన్‌లోనూ బీజేపీ ఓటు శాతం పెరిగిందని చెప్పారు.

స్మార్ట్ ఫోన్ ద్వారా
ఇక కరెంట్ బిల్లులు చెల్లింపు
-సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్

టి మీడియా, జూలై 2, రాజమహేంద్రవరం రూరల్ (తూర్పు గోదావరి) : ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) వినియోగదారుల సౌలభ్యం కోసం విద్యుత్ బిల్లులను ఏపీఈపీడీసీఎల్ వెబ్ సైట్, మొబైల్ యాప్ ద్వారా చెల్లించవచ్చని సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పఅథ్వీతేజ్ ఉమ్మడి ఆదేశాలు జారీ చేశారు. ఆర్ బి ఐ మార్గదర్శకాలను అనుసరించి ఇక మీదట ఫోన్ పే, జీ పే, పేటిఎం, ఇతర యూపీఐ యాప్స్ లో విద్యుత్ బిల్లులు చెల్లించేటప్పుడు ఏపీఈపీడీసీఎల్ పేరు కనిపించదు అని చెప్పారు. వినియోగదారులు సంస్థ మొబైల్ యాప్ %ఘర్‌వతీఅ జూశీఽవతీ% ని గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసికొని గాని లేదా సంస్థ వెబ్ సైటు %ఽఽఽఘజూఘర్‌వతీఅజూశీఽవతీ.ఎశీఎ% నుంచి గాని బిల్లులు చెల్లించవచ్చని మూర్తి తెలిపారు. ఏపీఈపీడీసీఎల్ మొబైల్ యాప్ లో గానీ లేదా సంస్థ వెబ్ సైటులోగాని బిల్లులు చెల్లించేటప్పుడు వినియోగదారులు తమ ఫోన్ పే, జీ పే, పేటిఎం, ఇతర యూపీఐ యాప్స్ తో పాటు డెబిట్, క్రెడిట్, నెట్ బ్యాంకింగ్, వాల్లెట్స్, కాష్ కార్డ్స్ కూడా వాడుకోవచ్చని వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటాలి

టీ మీడియా, జులై 2, గోదావరిఖని ప్రతినిధి: పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగరేణి కార్మికునికి వారి కుటుంబాలకు అవగాహన కొరకై సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ప్రసవించి డిశ్చార్జ్ అవుతున్న కుటుంబాలకు పండ్ల మొక్కలను మంగళవారం సూపరిండెంట్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ చేతుల మీదుగా బహుకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలోనే తల్లి అందం అత్యంత విలువైనది అన్నారు తల్లి తన నొప్పులను కష్టాలను భరిస్తూ పిల్లల కోసం పరితపిస్తుందని తెలిపారు. పిల్లలపై అత్యంత ప్రేమను కురిపిస్తుందన్నారు. తల్లి పంచే ప్రేమను మనం ఎప్పటికీ తీర్చుకోలేని రుణం అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ పండ్ల మొక్కలను నాటుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు అంబిక, ఇందిరా, మాధవి, సుమన్,, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కంకర క్రషర్స్ , క్వారీలు మూసివేయాల

టీ మీడియా, జులై 2. జిన్నారం :మండలం మాదారం గ్రామ పరిధిలో ఉన్నటువంటి కంకర క్రషర్స్ , క్వారీలను మూసివేయాలని ఆర్డీవో కి ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఆర్డిఓ తక్షణం స్పందిస్తూ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మరియు ఎమ్మార్వో గారికి ఇన్వెస్టిగేషన్ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గ్రామానికి సమీపంలో ఉండడం వల్ల గ్రామస్తులు వివిధ రకాలుగా ఆస్తి నష్టం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్ మరియు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

నూతన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా తిరుపతి



టీ మీడియా ,జులై 2 ధర్మారం : మండలం నూతన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా సోగాల తిరుపతి,ఉపాధ్యక్షులుగా బుట్టి సాగర్ లను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పార్టీ కార్యాలయం లొ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలొ కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు జి తిరుపతి రెడ్డి కాడే సూర్య నారాయణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలి
-విద్యార్థి సంఘాల పిలుపు

టీ మీడియా, జులై 2, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ,ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు విద్యార్థి సంఘాల సమావేశంలో ఈ నెల 4న జరిగే రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేష్,పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసమర్థ ఎన్టిఏను రద్దు చేయాలని,కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేసి, ఇటీవల నెట్, నీట్ పరీక్షలు రాసి, నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని, పి.హెచ్.డి అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని,ఐఐటీ ముంబై నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘం నేతలపై అక్రమ కేసులు, నిర్బంధాలు యూనివర్సిటీలోనూ స్వేచ్ఛ,వ్యక్తీకరణ ప్రజాస్వామ్య అణిచివేత చర్చలను ఆపాలని, పాఠశాలల మూసివేతను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని డిమాండ్ చేస్తూ జూలై 4న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని, విద్యాసంస్థల యాజమాన్యాలు స్వచ్ఛందంగా బందుకు సహకరించాలని ఈ బందులో విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు భరత్,సాయి,మహేష్ తదితరులు పాల్గొన్నారు .

తెలంగాణ ఆర్టీసీలో 3035 కొలువులకు సర్కార్ గ్రీన్ సిగ్నల్
త్వరలో నోటిఫికేషన్

టి మీడియా, జూలై 2, హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ)లో ఖాళీగా ఉన్న 3,035 పోస్టుల భర్తీకి రేవంత్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రతిపాదనలు పంపిన అన్ని పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తం పోస్టుల్లో 2000 డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ పోస్టులు, 114 డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానిక్) పోస్టులు, 84 డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) పోస్టులు, 25 డిపో మేనేజర్/అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పోస్టులు, 23 అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) పోస్టులు, 15 అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ పోస్టులు, 11 సెక్షన్ ఆఫీసర్ (సివిల్) పోస్టులు, 7 మెడికల్ ఆఫీసర్ (జనరల్) పోస్టులు, 7 మెడికల్ ఆఫీసర్ (స్పెషాలిస్ట్) కొలువులు ఉన్నాయి.ఆర్టీసీలో వివిధ కేటగిరిల్లో ఖాళీగా ఉన్న 3035 పోస్టులకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంపై రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు టీజీఎస్ఆర్టీసీలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని, ప్రజా రవాణా వ్యవస్థకు పెద్ద పీట వేస్తూ తమ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేస్తోందని ఆయన అన్నారు.ఈ కొత్త రక్తంతో రాష్ట్రంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింతగా బలోపేతం చేస్తామని ఆయన చెప్పారు. మహాలక్ష్మి పథకం అమలుతో పెరిగిన రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొత్త బస్సులను సంస్థ కొనుగోలు చేస్తోందని తెలిపారు. ఈ కొత్త బస్సులకు అనుగుణంగా నియమకాలు చేపడుతున్నట్లు వివరించారు. 3035 పోస్టులను వీలైనంత త్వరగా భర్తీ చేస్తామని స్పష్టం చేశారు.

ఉచిత గ్యాస్ సిలిండర్ల పేరుతో వసూళు...
ఇండేన్ గ్యాస్ డీలర్ నిలువుదోపిడీ..!

టి మీడియా, జూలై 2, రెడ్డిగూడెం (ఎన్‌టిఆర్) : రెడ్డిగూడెం మండల కేంద్రంలో ఉన్న ఇండేన్ గ్యాస్ వినియోగదారులు ఇకెవైసీ చేయించుకునే క్రమంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. నూతనంగా ఏర్పాటైన కూటమి ప్రభుత్వం సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చేసిన వాగ్దానం వలన ఇంకా ఆ పథకం విధి విధానాలు రాకముందే గ్యాస్ వినియోగదారులు అవగాహన లోపంతో నానా అవస్థలు పడుతున్నారు. రెడ్డిగూడెం మండల కేంద్రంలో ఉన్న ఇండేన్ గ్యాస్ డీలర్ తమ వినియోగదారులు ఐదు సంవత్సరాలుగా గ్యాస్ వాడుతున్న ప్రతి ఒక్కరూ ఈకెవైసి చేసుకోవాలనీ, అదేవిధంగా ప్రతి ఒక్కరూ సురక్ష పైప్ కోసం తప్పకుండా 200 రూపాయలకు కొనుగోలు చేయాలంటూ వినియోగదారులు వద్ద నుంచి 200 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇలా అక్రమంగా బలవంతంగా 200 రూపాయలను వసూలు చేయడాన్ని ప్రశ్నించిన వినియోగదారులతో డీలర్ విజయ కుమార్ రెడ్డి తన ఇష్టం వచ్చినట్లు అవమానకరంగా, అసభ్యంగా మాట్లాడుతూ ఉన్నాడని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఇలా 200 రూపాయలు వసూలు చేస్తూ కూడా కొందరికి సురక్ష ట్యూబ్ ఇవ్వడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని స్థానిక తహసీల్దార్ ను వివరణ కోరగా

తహసీల్దార్ వివరణ :

ప్రభుత్వం అందిస్తామని చెప్పిన ఫ్రీ గ్యాస్ సిలిండర్ లకూ, ప్రస్తుతం రెడ్డిగూడెం లో ఇండేన్ గ్యాస్ డీలర్ చేసే ఈకెవైసి కి సంబంధం లేదనీ, ఉచిత గ్యాస్ కు సంబంధించిన విధి విధానాలు ఇంకా రాలేదని, వినియోగదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న విషయాన్ని సంబంధిత అధికారులకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశామని తహసీల్దార్ తెలిపారు.

వినియోగదారుల అవస్థలు :

మండలంలో ఉన్న ఇండేన్ గ్యాస్ వినియోగదారులు అందరూ ఇతర గ్రామాల నుంచి కూడా ఒకే సారి ఈకెవైసి చేయించుకునేందుకు రావడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఎలాంటి నీడ లేకపోవడంతో తీవ్రమైన ఎండకు, దాహార్తికి తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

బీఆర్ఎస్ కి మరో బిగ్ షాక్..
-జిల్లా పార్టీ కార్యాలయానికి మున్సిపల్ అధికారుల నోటీసులు



టీ మీడియా జులై 2 ,హనుమకొండ :జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేశారు. హనుమకొండ బాల సముద్రంలోని కొత్తగా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం భవనానికి అనుమతులు లేవంటూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులకు నోటీసులు జారీ చేశారు. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కాజీపేట సర్కిల్ నుండి ఈ నోటీసులు జూన్ 25వ తేదీన జారీ అయ్యాయి. నోటీసులు జారీ సమాచారం ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు జీడబ్ల్యూఎంసీ ఈ నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. పార్టీ ఆఫీస్ కోసం ల్యాండ్ కేటాయింపు, బిల్డింగ్ పర్మిషన్ పత్రాలను మూడు రోజుల్లో అనుమతి పాత్రలు అందజేయాలని పేర్కొంది. లేదంటే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని మున్సిపల్ అధికారులు జారీ చేసిన నోటీస్ లో పేర్కొన్నారు.తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అన్ని జిల్లాల్లో కార్యాలయాలు నిర్మించింది. ప్రభుత్వ స్థలాలను తీసుకుని ఆయా కార్యాలయాలు నిర్మాణం చేపట్టినట్లు కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే వరంగల్ పార్టీ ఆఫీసుకు మాత్రం అనుమతులు లేవని నోటీసులు జారీ చేయడం ఆసక్తికరంగా మారింది. అంతే కాదు పార్టీ ఆఫీస్ కోసం ల్యాండ్ కేటాయింపు, బిల్డింగ్ పర్మిషన్ పత్రాలను సమర్పించాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఆదేశించారు. నోటీసుల సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అధికారులు కేవలం మూడు రోజులు గడువు మాత్రమే ఇచ్చారు. దాదాపుగా వారం పూర్తయింది.ఇప్పుడు మున్సిపల్ అధికారులు ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

క్షణికావేశం.. రెండు ప్రాణాలు..
-తండ్రిని కాపాడబోయి కూతురు..

టీ మీడియా, జులై 2, మహబూబ్ నగర్:తండ్రి, కూతురి మరణవార్త మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఏనుగొండ ప్రాంతంలో పెనూ విషాదాన్ని మిగిల్చింది. కుటుంబ కలహాలతో మనస్థాపం చెందిన తండ్రి రైలు కింద పడి ఆత్మహత్యకు యత్నించాడు. ఈ క్రమంలో తండ్రిని అనుసరించి రక్షించాలని ప్రయత్నం చేసింది కూతురు. ఈ క్రమంలో తండ్రి, కూతురు ఇద్దరు రైలు కింద పడి దుర్మరణం చెందారు. కుటుంబసభ్యుల వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం మందిపల్లికి చెందిన శివానంద్(46) కొన్నేళ్ల క్రితం మహబూబ్ నగర్ లో కుటుంబంతో జీవనం సాగిస్తున్నాడు. జిల్లా కేంద్రంలోని ఆస్పత్రిలో డ్రైవర్ గా పనిచేస్తు కుటుంబాన్ని పోషిస్తున్నాడు. భార్య ఇంట్లోనే ఉంటుండగా కుమారుడు సాయికృష్ణ ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. కూతురు చందన(17) %ూ%లోనే డీఎంఎల్టీ చదువుతోంది.అయితే ఊరు కానీ ఊరు వచ్చినా దొరికిన పని చేసూకుంటూ కుటుంబం మంచిగానే సాగుతోంది. ఎంతొకొంత వచ్చిన కొంత జీతంతో కుటుంబాన్ని పోషిస్తున్నాడు శివానంద్. ఎక్కడా ఎవరి వద్ద మాట పడలేదు. డ్రైవర్ ఉద్యోగమే అయినా చాలా నిజాయితీగా ఉండేవాడు. తోటివారితో ఎంతో కలిసిమెలిసి పనిచేసుకునే వాడు. కుటుంబం, అటూ ఉద్యోగం అన్ని సవ్యంగానే జరుగుతున్నాయి. అనుకోకుండా ఆ కుటుంబంలో సెల్ ఫోన్ గేమ్స్ చిచ్చు రేగింది. కొద్ది రోజులుగా కుమారుడు సెల్ ఫోన్లో గేమ్స్ బాగా అడిక్ట్ అయ్యాడు. గతరాత్రి అది గమనించిన తండ్రి శివానంద్ త్వరలోనే పరీక్షలు ఉన్నాయని ఫోన్ లో గేమ్స్ ఎందుకు ఆడుతున్నావని కుమారుడుని గట్టిగా మందలించాడు.ఈ క్రమంలో కుమారుడిని తిట్టవద్దని తల్లి జోక్యం చేసుకొని శివానంద్ ను నిలువరించింది. కుమారుడు, భార్య తన మాటకు ఎదురుతిరిగారని మనస్థాపం చెందిన తండ్రి శివానంద్ ఇంట్లోనుంచి ఆవేశంగా బయటకు వెళ్లిపోయాడు. కాలనీకి సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ వైపు ప్రయాణం సాగించాడు. వెంటనే తండ్రి ఆవేశాన్ని గమనించిన కూతురు ఆయనను అనుసరిస్తూ వెళ్లింది. అప్పుడే అటూ వైపు నుంచి వెళ్తున్న అమరావతి ఎక్స్ ప్రెస్ రైలుకు అడ్డుగా త్రండీ వెళ్లబోయాడు. నాన్న వద్దు నాన్న వద్దు అంటూ కూతురు ఎంత అరిచిన వినిపించుకోలేదు. దీంతో చేసేది లేక తండ్రీని కాపాడే ప్రయత్నం చేసింది కూతురు చందన. ఈ క్రమంలో ఇరువురు రైలు కింద పడి మృతి చెందారు.విషయం తెలుసుకున్న శివానంద్ భార్య సొమ్మసిల్లి పడిపోయింది. ఆమెను ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఇక స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న రైల్వే పోలీసులు మృతదేహాలను మహబూబ్ నగర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. క్షణికావేశంతో తండ్రి తీసుకున్న అనాలోచిన నిర్ణయానికి ఇద్దరి నిండు ప్రాణాలు బలయ్యాయి. తండ్రి, కూతురు రైలు ఢీకొని మరణించడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదంలో మునిగిపోయింది..

నూతన కమిటీ ఏకగ్రీవం

టీ మీడియా, జులై 2, గోదావరిఖని ప్రతినిధి: సింగరేణి కోల్ మైన్స్ బి ఎం ఎస్ సర్వసభ్య సమావేశంలో మంగళవారం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి రమాకాంత్, బి ఎం ఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి కుమారస్వామి ఉపాధ్యక్షులుగా వడ్డెపల్లి కుమారస్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శి నీలం రవి, తుంగ జనార్ధన్ ,ధరావత్ తిరుపతి, సమీక్ష కార్యదర్శిగా మడిగంటి శ్రీనివాస్, జంగంపల్లి సతీష్, శ్రీమన్నారాయణ, ట్రెజరుగా అబ్బోజు శివాజీ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మైన్స్ కార్మిక సంఘ బిఎంఎస్ కేంద్ర ఉపాధ్యక్షులు సారంగపాణి, కేంద్ర కమిటీ సభ్యులు మాదాసి రవీందర్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుని ఉద్యోగ విరమణసన్మానం

టీ మీడియా జులై 2 ,జిన్నారం :మండలం గడ్డపోతారం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రాఘవయ్య సార్ పదవి విరమణ సన్మాన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని రాఘవయ్య గారిని ఘనంగా సన్మానించిన రవీందర్ గౌడ్.ఈ కార్యక్రమంలో గడ్డపోతారం ఎంపీటీసీ జనాభాయ్ మాజీ సర్పంచ్ ప్రకాశం చారి. వావిలాల్ మాజీ సర్పంచ్ రవీందర్ శ్రీనివాస్ ముదిరాజ్ ఉపాధ్యాయులు నాయకులు పాల్గొన్నారు.

ఎంపీపీని సన్మానించిన కాంగ్రెస్ నాయకుల

టీ మీడియా, జులై 2, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా మదనపురం మండల కేంద్రంలోని దంతనూర్ గ్రామ ఫంక్షన్ హాల్లో ఎంపీపీ జన్ను పద్మావతి మంగళవారం ఎంపీపీ పదవి ముగిసిన సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు మహేందర్ నాయుడు శాలువాతో ఘనంగా సన్మానించారు.

ప్రతి జర్నలిస్టుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి
-కార్పొరేట్ పాఠశాలలో ఉచిత విద్య అందివ్వాలి

-టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్

టీ మీడియా, జులై 2, వనపర్తి బ్యూరో : అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలంతో పాటు రెండు పడకల గదులు నిర్మించి ఇవ్వాలి. కార్పొరేట్ పాఠశాలలలో సైతం జర్నలిస్టుల పిల్లలకు ఉచితంగా విద్యా బోధన అందించాలని టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ టి.కృష్ణ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పరిపూర్ణం లు డిమాండ్ చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జనరల్ బాడీ సమావేశం సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా మహాసభలు సమీపిస్తున్నందున సభ్యత్వ కార్యక్రమంతో పాటు అక్రిడేషన్ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. 25 సంవత్సరాల నుండి జర్నలిజంలో ఉంటూ కనీసం కుటుంబానికి భరోసా ఇవ్వలేకపోవడం ఆందోళన కలిగించే విషయం అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఒక ప్రత్యేక ప్యాకేజీని ఏర్పాటు చేసి దాని ద్వారా ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ కాలంలో ఇండ్ల పట్టాల పంపిణీలో చేసిన తప్పిదాలను మరోసారి పునరావృతం కాకుండా సేవకులం అనే పేరును సార్థకత చేసుకోవాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మీడియా పట్ల వ్యవహరిస్తున్న తీరును ఈ సందర్భంగా వారు ఖండించారు. వేతనాలు లేని వీర సైనికులుగా పనిచేస్తుంటే పాలనపరంగా పలు సమీక్ష జెడ్పి మున్సిపాలిటీ సమావేశాల్లో వీరినీ అగౌరవపరచడం అభ్యంతరకరమన్నారు. ప్రస్తుత సమాజంలో మీడియా ప్రాధాన్యతను చెప్పకుండా వారిని అణిచే ప్రయత్నం చేయడం చోద్యనీయమన్నారు. ఒక్కసారి పొలిటికల్ గా కౌన్సిలర్ గా గెలిస్తేనే ఫార్చునర్ కారులో తిరిగే రోజులు ఇవి . 40 సంవత్సరాలు జర్నలిస్టుగా ఉన్న జర్నలిస్టులకు 100 గజాల ఇండ్లు లేకపోవడం పాలకుల పారదర్శతకు నిదర్శనం అన్నారు. ఈరోజు సమావేశంలో మాట్లాడిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు జంగి కాస్మోస్ బుల్ టెన్, ఆర్టిక్యూ న్యూస్ ఛాన